ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
7★★★
జిల్లా వార్తలు
బుధవారం 9 అక్టోబరు 2024


వేములవాడ మూలవాగులో బతుకమ్మ సంబరాల్లో పట్టణవాసులు


చిన్నారికి బతుకమ్మను ఎత్తుతున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్


అమ్మవారికి పూలమాల వేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీ


డోలు కొడుతున్న ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ



అంబరాన్నంటిన సంబరం

- వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు
- పూలవనాన్ని తలపించిన మూలవాగు తీరం
- భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు మొక్కులు
- మూలవాగులో నిమజ్జనం
- హాజరైన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ కల్చరల్, అక్టోబరు 8: వేములవాడలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరన్నాంటాయి. ఎంగిలి పూల బతుకమ్మ నుంచి ఏడో రోజుకు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ప్రత్యేకత. ఆడపడుచులు మెట్టినింట్లో, పుట్టినింట్లో బతుకమ్మ సంబరాలు జరుపుకునే ఆనవాయితీ. ఇందులో భాగంగా మంగళవారం తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా పట్టణానికి చెందిన మహిళలు మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద సంబరాలు నిర్వహించారు. వేలాదిగా తరలి వచ్చిన మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని కొలిచారు. బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటం ఆడారు. మొదట తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో పట్టణ వీధుల్లో ఆడిపాడారు. అనంతరం అనంతరం మూలవాగు ఘాట్ వద్దకు రావడంతో బతుకమ్మలతో ఆ ప్రాంతం పూలవ నాన్ని తలించింది. ప్రముఖ ప్రజాగాయకురాలు విమలక్క వేములవాడ పట్టణం లో బతుకమ్మ ఆడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి సంబరాల్లో పాల్గొన్నారు. సాయినగర్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సతీమణి ఆది వనజ, బద్దిపోచమ్మ ఆలయ పరిసరాల్లో బీజేపీ జిల్లా అధ్య క్షుడు ప్రతాప రామకృష్ణ సతీమణి కౌన్సిలర్ ప్రతాప హిమ బిందు బతుకమ్మ ఆడారు. అనంతరం మూలవాగులోని నీటిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఆకట్టుకున్న దాండియా

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో స్థానిక మహిళలు బతుకమ్మల వద్ద దాండియా ఆడారు. అనంతరం ధర్మగుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు. ఈవో వినోద్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

హాజరైన ప్రముఖులు

వేములవాడ పట్టణంలో బతుకమ్మ వేడుకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ హాజరయ్యారు. ముందుగా వేములవాడ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిమజ్జన వేడుకల్లో గౌరీమాత ప్రత్యేక పూజలో పాల్గొని బతుకమ్మను నిమజ్జనం చేశారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్‌మహాజన్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ జడ్పీచైర్‌పర్సన్‌లు తుల ఉమ, న్యాల కొండ అరుణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు ఏనుగు మనోహర్‌రెడ్డి, అల్లాడి రమేష్, బీఆర్‌ఎస్‌జిల్లా అధ్య క్షుడు తోట ఆగయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు

వేడుకల్లో ఇబ్బందులు తలెత్తకుండా టౌన్ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు. సుభాష్‌నగర్, మల్లారం బైపాస్, మొదటి బైపాస్‌రోడ్డు వైపు బారికేడ్లు ఏర్పాటు చేశారు.





బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మాజీ జడ్పీ చైర్ పర్సన్‌లు తుల ఉమ, అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, బతుకమ్మతో ఆది శ్రీనివాస్ దంపతులు, బెలూన్‌లు ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, తుల ఉమ, రాజన్న ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పర్యావరణ విధ్వంసాన్ని అడ్డుకోవాలి


బతుకమ్మ ఆడుతున్న విమలక్క

వేములవాడ కల్చరల్, అక్టోబరు 8: దేశ వ్యాప్తంగా పర్యావరణ విధ్వంసం జరుగుతోందని, ప్రతీ ఒక్కరు అడ్డుకోవాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు, ప్రజాగాయని విమలక్క పిలుపునిచ్చారు. బహుజన బతుకమ్మలో భాగంగా వేములవాడలో మంగళవారం మూలవాగు వద్ద మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ, స్త్రీలు గౌరవంగా జీవించే హక్కును చాటిచెబుతూ బహుజన బతుకమ్మ ఊరువాడల వ్యాప్తి చెందుతోందన్నారు. దేశంలో ప్రకృతిని పార్వతిగా భావించడం, అదేవిధంగా స్త్రీలతో పోల్చడం పరిపాటిగా వస్తోందని, రెండింటికి పవిత్రత ఆపాదించబడిన తర్వాత కూడా ప్రకృతి విధ్వంసం ఆగడం లేదని అన్నారు. స్త్రీలపై అత్యాచారాలు అంతం కావడం లేదన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై ప్రతీ ఒక్కరు పిడికిలిబిగించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరు ప్రతిఘటిస్తేనే మహిళలు ఆత్మగౌరవంతో జీవించగలుగుతారని సూచించారు. ముంచెతుతున్న వరదలకు కారణం స్త్రీలపై పెచ్చురిల్లుతున్న దాడులే కారణమన్నారు. మహిళల ఆత్మరక్షణ కోసం ఒక ఉద్యమంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

మానేరు తీరంలో బతుకమ్మ సంబరాలు


బతుకమ్మ ఆడుతున్న చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

సిరిసిల్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల మానేరు తీరంలో మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, కౌన్సిలర్లు దార్నం అరుణ, గడ్డం చందన, దార్ల కీర్తన, దిడ్డి మాధ వి, మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్దాపూర్‌లో 17వ పోలీస్ బెటాలియన్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అన్నారు. అసిస్టెంట్ కమాండెంట్లు రాందాసు, ఉదయ భాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : మండలంలోని వెంకట్రావుపల్లెలో సద్దుల బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అనంతరం గ్రామసమీపంలోని బతుకమ్మ తెప్పెలో నిమజ్జనం చేసి వాయినాయిలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశార్శ.

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.05,12.35,1.00,1.40,3.30,4.10,7.05,7.25,7.45,10.40,11.00,11.20 4DX: 9.50,7.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.35,12.15,3.50,7.25,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.30,10.20,1.05,4.25,4.45,7.10,7.25,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,10.15,12.45,1.20,4.10,4.55,7.10,7.35,10.45,11.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.25,12.40,1.00,4.15,7.05,10.40,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.35,1.10,2.25,3.25,4.30,7.00,7.25,11.00 4DX: 9.40,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50,4.20,7.45,10.35,11.20
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,11.00
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,11.55,2.50,3.30,6.25,7.05,10.00,10.40

NOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.55,11.45,2.20,3.20,5.55,6.55,9.30,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,1.15,4.10,7.35,11.00,11.20
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,9.30,12.55,4.20,7.45,10.35,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.45,4.10,7.35,11.00
సుధా - శాలిబండ 9.50,1.05,4.30,7.55,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,10.00,12.45,1.15,4.50,7.35,7.55,11.00,11.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.45,12.30,3.45,7.10,7.25,10.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.05,1.25,4.30,7.00,7.30,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.25,4.30,7.30,10.45

మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,12.30,2.30,6.00,9.30,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.20,12.45,4.10,7.35,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.30,12.15,3.30,6.45,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,12.00,3.30,6.45,10.00
సైబ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.30,7.00,10.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,4.00,7.25,9.20,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షో షహెన్‌షా - చింతల్ 11.15,2.15,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30,6.00,7.00,8.00,9.30,10.30,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.00,10.10,10.15,12.30,1.35,4.10,4.25,7.10,7.30,7.45,10.35,10.55,11.15

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20

శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎంఎం - బలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
రాఘవేంద్ర 70 - బీజీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 3.00pm
సాయిరాజ - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
పివిఆర్ - ముసారాంబాగ్ 4.20pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,6.10
ఎం.పి మాల్ - కాచిగూడ 3.20,10.30
సినీపోలీస్ మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సుధా - శాలిబండ 9.45,1.00,4.25,7.50,11.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 4.30pm

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్
దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
శ్రీతిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట

శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయికల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ టాకీస్ - నందిపేట
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వనయాంబ - ముక్తిపాడ్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
సత్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తార సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జెన్నారం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
మీరజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శివే 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ
విజయ్ ఎ/సి - మస్కి
మారుతి ఎ/సి - కుస్టగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగసూర్

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
టివోలి - సికింద్రాబాద్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షో షహెన్‌షా - చింతల్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబ్‌మాల్ - సనత్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రామ్ 70 ఎ/సి - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
కృష్ణ క.మం - జనగాం
సాయిరాం - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
ఎస్ఆర్ శ్రీనివాస - మంథని
శ్రీరామ్ శ్రీనివాస - సుల్తానాబాద్
నటరాజ్ 70 - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పరమేశ్వరి - షాద్‌నగర్
హరిహర - జమ్మికుంట
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
భువనేశ్వరి 70 - ఐజా
సీతారామ 70 - ఇల్లందు
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శాంతమహల్ - తాండూర్
వెంకటేశ్వర 70 - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్


లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
టివోలి - సికింద్రాబాద్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షో షహెన్‌షా - చింతల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 సోమ - మల్లాపూర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబ్‌మాల్ - సనత్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
వినోద 70 ఎంఎం - ఖమ్మం
SVC ప్రతిమ - కరీంనగర్
రాజా డీలక్స్ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వేణుమాల్ - నిజామాబాద్
తిరుమల - సూర్యాపేట
శ్రీదేవి 70 - హన్మకొండ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
విట్రో సినీప్లెక్స్ - మిర్యాలగూడ
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
PVR సినిమాస్ - ఆర్మూరు
మీరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయదశమి శుభాకాంక్షలతో

రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే) 7.30,11.15,2.30,6.15,9.45
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45am
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఇంద్రనాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 2.30,9.30
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 11.00,6.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,9.45,12.35,3.50,7.15,10.30 తమిళ్: 9.00,9.45,10.15,1.00,4.15,7.30,10.45
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 8.45,9.10,9.35,12.25,3.30,4.10,7.10,7.35,10.45 తమిళ్: 8.45,9.10,6.35,12.25,3.30,4.10,7.10,7.35,10.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,12.45,3.00,6.30,10.00
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,11.30,3.00,6.30,10.00,10.30
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,12.10,2.30,3.40,6.00,7.10,9.30,10.40
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.10,12.10,3.40,5.10,7.10,10.40 తమిళ్: 2.40,9.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,11.40,1.00,4.20,7.40,11.00
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.40,11.40,1.00,4.20,7.40,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.40,11.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.10,1.25,4.40,7.55,11.10
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00

GLOBAL CINEMAS RELEASE



మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

కొడిమ్యాల, అక్టోబరు 8 : మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన గోలి సదానందం(48)మద్యానికి బానిసై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు సదానందం కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో మంగళవారం సాయంత్రం ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సదానందం భార్య గోలి తార ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నివేశన స్థలాల ఎన్‌వోసీ కోసం జర్నలిస్టుల ధర్నా

● కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే మద్దతు



మల్యాపూర్ నివేశన స్థలాల వద్ద ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

● పట్టాలిచ్చిన చోటే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలి

పట్టాలు పొందిన జర్నలిస్టులకు అన్యాయం చేయవద్దని పట్టాలిచ్చిన స్థలాల్లోనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్‌చేశారు. ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తే సీపీఎం ఆధ్వర్యంలో జర్నలిస్టుల పక్షాన ముందుండి పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

భగత్‌నగర్, అక్టోబరు 8 : కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్, చింత కుంట గ్రామాల్లో తమ పట్టాలకు ఎన్‌వోసీ ఇప్పించాలని కోరుతూ జర్నలిస్టులు ప్లాట్ల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ సంవత్సరం క్రితం తమకు పట్టాలు ఇచ్చినా ఎన్‌వోసీ ఇవ్వకపోవడంతో నిరాశే మిగిలిందన్నారు. సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించేందుకు వెళితే అధికారులు ప్లాట్లు రద్దయ్యాయని అనడం తమను ఆందోళనకు గురి చేసిందన్నారు. కాలయాపన చేయకుండా తమకు కేటాయించిన ప్లాట్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులంతా అక్కడి నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో మాట్లాడుతున్న జర్నలిస్టులు

ఈ విషయమై తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశానని జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లు వారికి దక్కే వరకు అండగా ఉంటానని ఆయన అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలా కర్‌ను కలిసిన జర్నలిస్టులకు ఆయన మద్దతు ప్రకటించారు. గత ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన పట్టాలను ఏవిధంగా రద్దు చేస్తారన్నారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని, న్యాయ పరంగా పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్‌మాల్స్‌లో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు

● 10 కేసులు నమోదు



షాపింగ్‌మాల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

కరీంనగర్ క్రైం, అక్టోబరు 8 : కరీంనగర్‌లోని పలు షాపింగ్‌మాల్స్‌లో తూనికలు కొలతల శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించి లీగల్ మెట్రాలజి యాక్టు నిబంధనలను అతిక్రమించిన మాల్స్‌పై కేసులు నమోదు చేశారు. లీగల్ మెట్రాలజీ కరీంనగర్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయసారథి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్ భూలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. కరీంనగర్‌లో సీఎంఆర్, చెన్నై సిల్క్స్, సౌత్‌ఇండియా షాపింగ్‌బాల్, మాంగళ్య సాపింగ్ మాల్స్‌పై 10 కేసులు నమోదు చేశామని ఏసీ విజయసారథి తెలిపారు. మాల్స్‌లోని రెడీమేడ్ షర్ట్స్, ఇతర వస్త్రాలపై తయారీ తేదీ, చిరునామా తదితర వివరాలు లేవని, బ్రాండెడ్ పేరుతో కొన్ని నకిలీ ప్రొడక్ట్స్ విక్రయాలు జరుగుతున్నట్లుగా తనిఖీల్లో వెల్లడైందని ఆయన తెలిపారు.

చైన్ స్నాచర్స్ అరెస్ట్

● 105 గ్రాముల బంగారం, బైక్‌లు స్వాధీనం

కరీంనగర్ క్రైం, అక్టోబరు 8: జల్సాలకు అలవాటు పడి మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగిలిస్తున్న నిందితులను కరీంనగర్ రూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 105 తులాల బంగారు ఆభరణాలు, 2 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిందితులు కరీంనగర్ టౌన్, కరీంనగర్ రూరల్ మండలం సీతారాంపూర్, మెహర్‌నగర్, నగునూర్, వావిలాలపల్లి, గోపాల్‌పూర్, జ్యోతినగర్, తీగలగుట్టపల్లి శివారు ప్రాంతాల్లో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకొని బైక్‌లపై వెనుక వైపు నుంచి వచ్చి మహిళల మెడలోని బంగారు గొలుసులను తెంపుకుని పారిపోతుండేవారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం తీగలగుట్టపల్లి అమ్మగుడి చౌరస్తాలో కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టగా ముగ్గురు వ్యక్తులు ఎలబోతారంకు చెందిన ఎడవెల్లి దీపక్, ఎడవెల్లి చందులు అనుమానాస్పదంగా బైక్‌లపై తచ్చాడుతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలను అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో దొంగలించిన బంగారాన్ని కొనుగోలు చేసిన బంగారం వ్యాపారి వెల్గటూర్ మండలం సంకెనపల్లికి చెందిన సింహరాజు నరేష్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, కరీంనగర్ టౌన్ ఠాణాలలో ఇద్దరు నిందితులపై ఏడు చెయిన్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయని ఏసీపీ వెంటకరమణ తెలిపారు. నిందితులను పట్టుకోవటంలో కీలకంగా పనిచేసిన సీఐ ప్రదీప్‌కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఏఎస్ఐ రాజయ్య, హెడ్ కానిస్టేబుల్ సలాఉద్దీన్, మీసాల రమేష్, కానిస్టేబుళ్ల దయానంద్, కనకయ్య, శ్రీనులను ఏసీపీ అభినందించారు.



నిందితులను అరెస్టు చూపుతున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ

ఎవరూ లేని ఇంట్లో చోరీకి యత్నం

● దొంగలను పట్టుకున్న గ్రామస్థులు

సుల్తానాబాద్, అక్టోబర్ 8: ఇనుప సామానులు కొనే నెపంతో గ్రామంలో తిరుగుతున్న మహిళలు ఎవరూ లేని ఇంట్లో జొరబడి చోరీకి యత్నించారు. పక్కింటి వ్యక్తి అప్రమత్తమై గ్రామస్తులకు సమాచారం ఇచ్చి దొంగలను పట్టుకున్నారు. వారిలో ఓ వ్యక్తి పరారు కాగా, నలుగురు మహిళలు పట్టుబడ్డారు. వారిని సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండలంలోని గర్రెపల్లి గ్రామంలోని నీరుకుళ్ల రోడ్డులో ఉన్న రైతు వేదిక సమీపంలో ఓ కుటుంబం ఊరికి వెళ్లింది. ఇల్లు తాళం వేసి ఉండడాన్ని గమనించిన నలుగురు మహిళలు, ఓ పురుషుడు గల బృందం మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో జొరబడి సామాన్లను మూటగట్టారు. ఇత్తడి వెండి సామానుతో పాటు కొంత నగదు, వెండి సామాను కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దొంగల అలికిడి విన్న పక్కింటి వ్యక్తి అప్రమత్తమై మరికొందరిని చేరదీసి సదరు దొంగలను ఇంట్లో ఉంచి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వచ్చి నలుగురు మహిళా దొంగలను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

వృద్ధురాలి ఆభరణాల చోరీ

● పని ఇప్పిస్తానని తీసుకెళ్లిన మహిళ ఘాతుకం

జ్యోతినగర్, అక్టోబరు 8 : పని ఇప్పిస్తానంటూ ఓ వృద్ధురాలిని తీసుకెళ్లిన మహిళ కత్తితో దాడి చేసి ఆభరణాలను ఎత్తుకెళ్లింది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఈ ఘటన జరిగింది. పీకే రామయ్య కాలనీకి చెందిన అనాథ అయిన నిర్మల మండల్(60) ఇళ్లలో పనులు చేస్తూ జీవిస్తోంది. గోదావరిఖనిలో పని ఉందని నిర్మలను సోమవారం అదే కాలనీకి చెందిన అశ్వినితాండి అనే మహిళ తీసుకొని వెళ్లింది. రోజంతా గోదావరిఖనిలో తిప్పి రాత్రి సమయంలో తిరిగి పీకే రామయ్య కాలనీకి తీసుకువచ్చింది. నిర్మల నగలను ఎత్తుకెళ్లాలని ముందే పథకం వేసిన అశ్విని కాలనీశివారులోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి కత్తితో దాడి చేసింది. ఆమె చెవులకున్న 2 తులాల కమ్మలు(గంటీలు), కాళ్లకు ఉన్న వెండి కడియాలను ఎత్తుకెళ్లింది. దాడిలో స్పృహ కోల్పోయిన వృద్ధురాలు చనిపోయిందని భావించిన అశ్విని అక్కడినుంచి వెళ్లి పోయింది. మంగళవారం ఉదయం స్పృహలోకి వచ్చిన నిర్మల తన ఇంటికి వెళ్లగా కాలనీవాసులు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాలనీవాసుల సమాచారం మేరకు రామగుండం సీఐ టి.ప్రవీణ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ సతీష్ ఆసుపత్రికి వెళ్లి విచారించారు. మెజిస్ట్రేట్ సమక్షంలో వృద్ధురాలి వాంగ్మూలం నమోదు చేశారు. కాలనీకి చెందిన పసుల ప్రకాష్ ఫిర్యాదు మేరకు అశ్వినిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

గోదావరి నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబరు 8: గోదావరిఖని శివారు గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గోదావరిఖని టూటౌన్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్వాగత్ ఫంక్షన్ హాల్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఏపీ 15టీ 0742 స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ పాషారాజ్ మహమ్మద్‌ను అదపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ గోదావరిఖనికి చెందిన అన్నరపు శ్రీకాంత్‌రెడ్డికి చెందినదిగా పోలీసులు తెలిపారు. అక్రమంగా గోదావరి నది నుండి ఇసుకను తరలించి బయట అధిక ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్టు పోలీసులు తెలిపారు. డ్రైవర్‌తో పాటు ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు.

ఒకే వ్యక్తికి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు



మొలుగూరి కిరణ్ కుమార్

సైదాపూర్, అక్టోబరు 8 : సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన మొలుగూరి కిరణ్‌కుమార్ ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ఇది వరకే గురుకుల ఫలితాలలో జోన్ మూడులో 2వ ర్యాంక్‌తో సోషల్ టీజీటీ సాధించి వీణవంక గురుకులంలో ఉపాధ్యాయు డిగా పనిచేస్తున్నాడు. గత నెలలో టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాలలో 357 ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. డీఎస్సీ ఫలితాలలో జిల్లాలో 16వ ర్యాంక్‌తో సోషల్ స్కూల్ అసిస్టెంట్ సాధించాడు. మూడు ఉద్యోగాలు సాధించిన కిరణ్ కుమార్‌ను పలువురు అభినందించారు.

రూ.6,650 పలికిన పత్తి ధర

జమ్మికుంట, అక్టోబరు 8 : జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్‌లో క్వింటాల్ పత్తి ధర రూ.6,650 పలికింది. మంగళవారం మార్కెట్ యార్డుకు 45మంది రైతులు 253 క్వింటాళ్ల విడి పత్తి, 25మంది రైతులు 61క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర రూ.6,650, కనిష్ఠ ధర రూ.5,900 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి 13వరకు మార్కెట్‌కు సెలవులు ఉన్నాయని, తిరిగి 14వతేదీ నుంచి మార్కెట్ యార్డు లో పత్తి కొనుగోళ్లు జరుగుతాయని, రైతులు సహకరించాలని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం తెలిపారు.

హత్యాయత్నం కేసులో రెండేళ్ల జైలు శిక్ష

జగిత్యాల క్రైం, అక్టోబరు 8 : కుటుంబ కలహాలు, పాత పగలు మనసులో పెట్టుకుని హత్యాయత్నానికి పాల్పడిన కేసులో ఒకరికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 500 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు అసిస్టెంట్ సెషన్స్ న్యాయాధికారి ప్రసాద్ మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన రొండ రవీందర్, మాణిక్యం అనే ఇద్దరి సోదరుల మధ్య ఆస్తి, కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. రొండ రవీందర్-సుజాత దంపతులు ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో పాత పగలు మనసులో పెట్టుకుని రొండ మాణిక్యం కత్తితో సుజాతపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడు 2018 ఫిబ్రవరి 21న బుగ్గారం పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై మధుకర్ కేసు నమోదు చేశారు. కోర్టు డ్యూటీ అధికారి శ్రీధర్ సరైన సాక్ష్యులను కోర్టులో ప్రవేశ పెట్టారు. అదనపు పీపీ మురళి కేసు వాదించగా నేరం రుజువు కావడంతో ముద్దాయి మాణిక్యంకు జైలు శిక్ష విధిస్తూ న్యాయాధికారి తీర్పునిచ్చారు.

ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం

కొడిమ్యాల, అక్టోబరు 8 : మండల కేంద్రానికి చెందిన నాంపల్లి చంద్రయ్య మంగళవారం ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని అంగడి బజారులో చోటు చేసుకుంది. ఇది గమనించిన సమీప ప్రజలు వచ్చి అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపిన వివరాల మేరకు నాంపల్లి చంద్రయ్య అతని అన్నానాం పల్లి రాజేశంకు ఆస్తుల పంపకాల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఆస్తుల పంపకాల విషయమై చంద్రయ్య కులసంఘ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టుకున్నారు. అతని అన్న, కుల పెద్దలు చంద్రయ్యను తమ వద్దకు రావద్దని సూచించినట్లు తెలిపారు. చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాత్యాయని రూపంలో అమ్మవారి దర్శనం


ఐరావత్ వాహనంపై స్వామి వారల ఊరేగింపు



ఐరావత్ వాహనంపై శ్రీ యోగ, ఉగ్ర నరసింహ స్వామి వారల సేవలు ఊరేగింపు



ధర్మపురిలో..



వేములవాడలో

ధర్మపురి, అక్టోబరు 8 : ధర్మపురి లక్ష్మీ నృసింహ స్వామి అనుబంధ శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో దేవి నవరాత్రోత్సవాలు ఆరవ రోజు మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారలు ఆకు పచ్చని రంగు చీరెలో, మల్లెపూలు, బిల్వపత్రి దండలు ధరించి కాత్యాయని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. మూల నక్షత్రం సందర్భంగా సరస్వతి పూజ, పుస్తక పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామివారల ఊరేగింపు సేవ ఐరావత్ వాహనంపై పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

వేములవాడలో..

వేములవాడ కల్చరల్, అక్టోబరు 8 : దేవి నవరాత్రోత్స వా ల్లో భాగంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం లో అమ్మవారు మంగళవారం కాత్యాయని అలంకారంలో దర్శనమించ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ అర్చ కులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. మరోవైపు మంగళవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాలతో పూలతో అందంగా అలంకరించారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- 11న స్వామివారి కల్యాణం
- 17న మహారథోత్సవం.. జాతర

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

కలియుగ దైవం వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. బుధవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 800 సంవత్సరాల చరిత్ర కలిగిన లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఏటా తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో అదే స్థాయిలో ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ నెల 9వ తేదీన ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు 19వ తేదీ వరకు ఆద్యంతం వైభవంగా సాగుతాయి. స్వామివారు రోజుకో వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. 11వ తేదీన లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు. 17న 30 అడుగుల ఎత్తుతో 160సంవత్సరాల చరిత్ర ఉన్న మహారథంపై స్వామివారి ఊరేగింపు చేపడతారు.



స్వామివారి మూలవిరాట్

రోజుకో వాహనంపై స్వామివారి దర్శనం

అతి పురాతనమైన లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని పరిశీలిస్తే మానేరు నదీ ప్రవాహంతో ఎంతో ఆహ్లాదకరంగా కనిపించే మానేరు ఒడ్డున మాండవ్య మహాముని ఆశ్రమం ఉండేది. ఇక్కడ మహా విష్ణు యాగం చేయాలని నిర్ణయించారు. మహా విష్ణు ఆజ్ఞా కోసం మాండవ్య ముని తపస్సు చేయగా మహా విష్ణు ప్రత్యక్షమై మహా యాగం చేసుకునేందుకు అనుమతిచ్చాడు. ఆ యాగం తరువాత గ్రామ జమిందార్లు ఆలయాన్ని నిర్మించారు. ఆ తరువాత 200 సంవత్సరాల శాలివాహన శకం 1826 ప్రాంతంలో మొగలాయిలు కాకతీయుల రాజ్యంపై దండెత్తి హిందూ దేవాలయాలను ధ్వంసం చేశారు. శ్రీశాల కేశవనాథ స్వామి విగ్రహాన్ని కూడా పగల గొట్టారు. ఇప్పటికీ ఈ దేవాలయంలో విగ్రహం భద్రపరిచి ఉంది. ఇలా ఎంతో పురాతనమైన ఈ దేవాయలంలో 12 వివిధ వాహనాలను స్వామి సేవకు ఉపయోగిస్తారు. బ్రహ్మోత్సవాల్లో 9న ఉత్సవంగ స్థాపన తిరుమంజనం, రాత్రి పుణ్యావచనం, 10న శేషవాహనంపై స్వామివారి ఊరేగింపు, 11న లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, హంసవాహనంపై ఊరేగింపు, 12న సింహవాహనం, అశ్వవాహనంపై శమిదర్శనం, విజయదశమి, 13న గరుడ వాహనం, కాళింగమర్ధనం, వేద సదస్సు నిర్వహిస్తారు. 14న సూర్య వాహనం, రంగనాయక తిరొప్పలం, చంద్రవాహనాలపై స్వామివారి ఊరేగింపు, 15న అండాలమ్మవారికి ఒడిబియ్యం, గజవాహనంపై స్వామివారి ఊరేగింపు, 16న పొన్నవాహనంపై స్వామివారి ఊరేగింపు 17న మహారథోత్సవం జాతర, అశ్వవాహనంపై దోపుకథ, 18న మహాపూర్ణహుతి, చక్రతీర్థం, 19న నాగబలి, పుష్పయాగము, ఏకాంత సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఉత్సాహంగా పోలీస్ స్పోర్ట్స్ మీట్



క్రికెట్ మ్యాచ్ ప్రారంభిస్తున్న ఎస్పీ

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 8: జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఉత్సాహంగా ఉల్లాసంగా కొనసాగుతోంది. సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మంగళవారం కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, క్యారమ్స్, అథ్లెటిక్స్ నిర్వహించారు. క్రీడాకారులు పోటాపోటీగా తలపడి ఫైనల్‌కు చేరారు. ప్రధానంగా సిరిసిల్ల సైకర్స్, డీఏఆర్ హంటర్స్ క్రికెట్ జట్లు ఫైనల్ మ్యాచ్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో డీఏఆర్ బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 104 పరుగులు చేసింది. సిరిసిల్ల సైకర్స్ బ్యాటింగ్ చేయాల్సి ఉండగా చీకటి పడడంతో బుధవారానికి వాయిదా వేశారు. కబడ్డీలో డీఏఆర్ హంటర్స్ వర్సెస్ వేములవాడ రుద్రాస్, వాలీబాల్‌లో డీఏఆర్ హంటర్స్ వర్సెస్ సిరిసిల్ల సోల్జర్స్, టగ్ ఆఫ్ వార్‌లో డీఏఆర్ హంటర్స్ వర్సెస్ డీఏఆర్ రేంజర్స్ జట్లు ఫైనల్స్‌కు చేరాయి. సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచేలా ప్రణాళికలు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఉత్సాహంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ



కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ

సిరిసిల్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి నైపుణ్యం పెంచేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్‌లో ఎల్‌బీ స్టేడియంలో ప్రారంభించిన సీఎం టార్చ్ రిలే ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ గాంధీ చౌక్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా యువత జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి పతకాలు సాధించేలా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఒలంపిక్స్‌లో రాణించేలా శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసి దానికి శివసేనరెడ్డిని నియమించారని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. క్రీడల్లో రాణించిన వారికి గ్రూప్-1 స్థాయి ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వేములవాడలో స్టేడియం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. మండల కేంద్రాల్లో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు నిధులు ఇచ్చినట్లు, మొదటి దశలో మండలాల్లో, రెండో దశలో గ్రామాల్లో, మూడో దశలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

గంజాయి రహిత జిల్లాగా ఉండాలి

యువత సన్మార్గంలో ముందుకు వెళ్లాలని గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల ఉండాలని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ అన్నారు. గంజాయి రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. గంజాయి నివారణకు కలెక్టర్, ఎస్పీలు కఠిన మైన చర్యలు చేపట్టాలన్నారు. యువత గంజాయికి అలవాటుపడితే కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీస్ ఆధ్వర్యంలో సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, ఆడెపు చంద్రకళ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ పోటీలకు ఆహ్వానం

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 8: అక్టోబరు 21న నిర్వహించనున్న పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశంపై ఫొటో గ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీల కోసం ఆసక్తిగల యువతీ, యువకులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా తీసిన 3 ఫొటోలు, తక్కువ నిడివితో ఉన్న షార్ట్ ఫిలిమ్స్ తీసి ఈనెల 20న సాయంత్రం వరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని పీఆర్వోకు అందజేయాలని పేర్కొన్నారు. ఎంపికైన మూడు షార్ట్ ఫిలింలు, ఫొటోలను రాష్ట్ర స్థాయి పోటీలకు డీజీపీ కార్యాలయానికి పంపిస్తామని తెలిపారు. వివరాలకు పీఆర్వోను 8712656431 నంబరులో సంప్రదించాలని సూచించారు.

పత్తి కొనుగోలుకు చర్యలు చేపట్టాలి

సిరిసిల్ల కలెక్టరేట్, అక్టోబరు 8: పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్‌ను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ పత్తి పంటకు మద్దతు ధర అందేలా చూసేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వం జిల్లా స్థాయి కమిటీ నియమించిందన్నారు. మార్కెట్‌లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువ రేట్ పలికితే వెంటనే సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 42 వేల 390 ఎకరాలలో పంట వేసినట్లు, 30 వేల 28 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనా వేసినట్లు చెప్పారు. పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు జిల్లాలో 5 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సుద్దాలలోని కావేరి కాటన్ ఇండస్ట్రీస్, నాంపల్లి లోని లక్ష్మీనరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ కాటన్ ఇండస్ట్రీస్, గొల్లపల్లిలోని సప్తగిరి కాటన్ ఇండస్ట్రీస్, తాళ్లపల్లిలోని శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. రైతులు బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ, వెయింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. పొడువు పింజ రకం పత్తి క్వింటాల్‌కు రూ.7,521 మద్దతు ధర ప్రకటించామన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, లీగల్ మెట్రాలజీ అధికారి రూపేష్ కుమార్, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మీ, డీఎం సివిల్ సప్లయిస్ అధికారి రజిత, సీసీఐ అధికారి శక్తి వేల్ పాల్గొన్నారు.

పూలనే దేవుళ్లుగా కొలిచే గొప్ప సంస్కృతి



మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ కల్చరల్, అక్టోబరు 8 : ప్రకృతి సిద్ధంగా వచ్చే పూలనే దేవళ్లుగా కొలిచే గొప్ప సంస్కృతి తెలంగాణదని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో ఏడు రోజుల్లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకకు కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, ఏఎస్పీ శేశాద్రినిరెడ్డితో కలిసి మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. బతుకమ్మ ఘాట్ వద్దకు వస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గంగమ్మ ఆలయం నుంచి ఒగ్గుడోలు, బోనాలతో తెలంగాణ సంప్రదాయాలు ఉట్టిపడేలా స్వాగతం పలికారు. బతుకమ్మను ఎత్తుకుని మూలవాగుకు వస్తుండగా ఒగ్గుడోలుతో, కోలలతో కలెక్టర్, ఎస్పీలతో కలిసి నృత్యం చేశారు. మూలవాగు వద్ద ఏర్పాటు చేసిన స్టేజీ వద్దకు చేరుకుని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రకృతిని పూజిస్తేనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. బతుకమ్మ వేడుకను వైభవంగా నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశించారన్నారు. జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను వైభవోపేతంగా చేపట్టాలని సూచించారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, సాగరం వెంక టస్వామి, సంద్రగిరి శ్రీనివాస్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం ఓటరు జాబితా రూపొందించాలి

సిరిసిల్ల కలెక్టరేట్, అక్టోబరు 8: రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల నిర్వహణ కోసం నిబంధనల ప్రకారం ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు 29 మార్చి 2025న ఖాళీ కానున్నాయని, వాటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని ఆదేశించారు. ఓటరు నమోదుపై అక్టోబరు 16, అక్టోబరు 25న వార్తా పత్రికల్లో నోటీసు జారీ చేయాలన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లను నవంబరు 6లోగా నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం దరఖాస్తు సమర్పించాలన్నారు. నవంబరు 23న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించాలని, డిసెంబరు 9లోగా అభ్యంతరాలను స్వీకరించి డిసెంబరు 25లోగా పరిష్కరించాలని అన్నారు. డిసెంబరు 30న తుది ఓటరు జాబితా ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గడువుపై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల, ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్‌గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర



పూజలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్లు

వేములవాడ కల్చరల్, అక్టోబరు 8: వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకలకు అమ్మవారి విగ్రహంతో మంగళవారం నిర్వహించిన శోభాయాత్ర వైభవంగా సాగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు కార్యక్రమం చేపట్టారు. అనంతరం బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ తెప్పలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గం అమ్మవారికి నూతన వస్త్రాలను అందజేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్‌లు నరాల శేఖర్, ముప్పిడి సునంద, నీలం కళ్యాణి, గోలి మహేష్, ఇప్పపూల అజయ్, అన్నారం ఉమా, నిమ్మశెట్టి విజయ్, కొండ పావని, జోగిని శంకర్, రేగుల సంతోష్‌బాబు, గూడూరి లక్ష్మీ, మారం కుమార్, సిరిగిరి రామచంద్రం, గడ్డమీద లావణ్య బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నాయకులు పుల్కం రాజు, రేగుల మల్లికార్జున్, నామాల లక్ష్మీరాజం, కోల కృష్ణస్వామి, నీరటి మల్లేశం, సగ్గు రాహుల్ తదితరులు ఉన్నారు.

కుంకుమ పూజలు.. అన్నదానాలు



పూజలు నిర్వహిస్తున్న ఆది శ్రీనివాస్

సిరిసిల్ల అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మండపాల వద్ద కుంకుమ పూజలు, అన్నదానాలు నిర్వహించారు. మంగళ వారం సిరిసిల్లలోని జగదాంబ మార్కండేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్కండేయ వీధిలో ప్రతిష్ఠించిన దుర్గామాతను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్ దర్శించుకున్నారు.

ఎల్లారెడ్డిపేట:మండల కేంద్రంతోపాటు గ్రామాల్లోని యువజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అన్నదానం చేశారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలో మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద సాముహిక కుంకుమ పూజ, అన్నదానం చేశారు.

ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరులో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

● మండలంలోని వంతడుపులలో మహిళలు కుంకుమ పూజ, ఇల్లంతకుంటలో గోపూజ నిర్వహించారు. బీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతిరెడ్డి నిర్వాహకులకు పూజసామగ్రికి రూ.20 వేల 555 విరాళం అందించారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీరామసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో కుంకుమ పూజలను నిర్వహించారు.

కోనరావుపేట: కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, మల్కాపేటలో దుర్గమాత విగ్రహాల వద్ద మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గ మాత మహాలక్ష్మి అలంకారంలో దర్శనమి చ్చారు.

చందుర్తి : మండల కేంద్రంలో లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం చండీయాగం నిర్వహించారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా

సిరిసిల్ల టౌన్/సిరిసిల్ల క్రైం/వేములవాడ, అక్టోబరు 8: ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుద్యోగుల తరపున నిలుస్తానని కరీంనగర్ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం, సిరిసిల్ల కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ చాంబర్‌లో న్యాయవాదులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. వేములవాడలోని టీయూడబ్ల్యూజే ఐజేయూ ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో గతంలో లక్ష ఐదు వేల మంది పట్టభద్రులు ఓటును నమోదు చేసుకున్నారని, దీన్ని బట్టి గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఏ రకంగా నిర్లక్ష్యానికి గురి చేసారో అర్థం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడదల చేసినా నిరుద్యోగులకు నమ్మకం కలగడం లేదన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట, అక్టోబరు 8: సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి సూచించారు. మండలంలోని జంగమరెడ్డిపల్లెలో మంగళవారం నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో మాట్లాడారు. యువకులు గంజాయికి బానిసలుగా మారి జీవితాన్ని పాడుచేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా యాదగిరి

వేములవాడ, అక్టోబరు 8: పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా చిప్ప యాదగిరి ఎన్నికయ్యారు. హైదరాబాద్ శివారులోని షామీర్‌పేటలో నిర్వహించిన 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా వేములవాడకు చెందిన సీనియర్ నాయకుడు యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 8: సిరిసిల్ల పట్టణం 25వ వార్డు పద్మనగర్‌లో మంగళవారం వార్డు కౌన్సిలర్ కుడికాల రవికుమార్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు.

తంగళ్లపల్లి : తంగళ్లపలి మండలం గోపాలరావు పల్లె, మండేపల్లిలో మంగళవారం సీఎమ్మార్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని గూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కటుంబానికి కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.

సంక్షిప్తంగా...

● ఇల్లంతకుంట: గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదని బీజేపీ దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులకు రెండు నెలలుగా జీతాలు రాలేదని తెలిపారు.

● ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి గ్రామంలో పాముకాటుకు గురై కోలుకున్న బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థి రమావత్ రోహిత్‌కు జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

● ఎల్లారెడ్డిపేట : ఈ నెల 15 నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, మద్దతు ధర పొందాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం మాట్లాడుతూ అన్నదాతలు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దన్నారు.

● కోనరావుపేట: కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్‌లో తెలంగాణ సాంస్కృతిక సారధి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో మంగళ వారం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాతా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.